# మధ్యవర్తి

## విన్నకోట సుశీలాదేవి



**"సంసారమన్న తర్వాత భార్యాభర్తల మధ్య కలతలు రావడం ఎంత హజమో, తిరిగి వారు కలవడం కూడా అంత సహజమే! దీనికింత ాధపడటం అనవసరంరా సారథీ" అన్నాడు రామనాథం.**

"నువ్వు చెప్పింది నిజమే మావయ్యా! కాని స్కర్- లక్ష్మి మధ్య వచ్చింది మామూలు కలహం దు. ఇదేదో తీవ్రరూపం దాలుస్తున్నట్లు మానంగా ఉంది. ఇద్దరూ మొండివాళ్లు ఎవ్వరూ డంలేదు. తెగేవరకూ లాగుతారని భయంగా ఉంది' న్నాడు సారథి దిగులుగా.

"అయితే పరిస్థితి తీవ్రంగానే ఉందంటావ్!"

"అవును మామయ్యా! అందుకే కదా నీ దగ్గరకు ్చింది. తల్లీ తండ్రీ లేని మాకు నువ్వే పెద్ద దిక్కువు. శ్రేయోభిలాషివి కూడా. ఈ విషయంలో నువ్వు ్యవర్తిగా ఉండి వాళ్లిద్దరిని ఎలాగైనా కలపాలి" అన్నాడు సారథి ప్రాధేయపూర్వకంగా.

"పెద్ద భారమే పెట్టావు. సరేలే చూద్దాం" అన్నాడు రామనాథం.

"అలా మెల్లగా అంటే కాదు. నువ్వీ ఉపకారం చేసి మా లక్ష్మి కాపురం నిలబెట్టాలి" అన్నాడు రామనాథం రెండు చేతులూ పట్టుకుని.

"అలాగే" నని మాటిస్తూ "సారథీ! భాస్కర్ ఎలాంటివాడు? నేను వాళ్ల పెళ్లికి రాలేకపోవడంతో అతడిని చూడలేదు. ఒట్టి శాడిస్టా ఏం?" అనడిగాడు.

"చాలా మంచివాడు మామయ్యా! లక్ష్మి - భాస్కర్ ఒకరినొకరు పూర్తిగా ఇష్టపడ్డాకే పెళ్లి జరిపించాను. కాని చివరికిలా ఎందుకైందో అర్థంకావడంలేదు" అన్నాడు నిట్టూరుస్తూ.

"సారథీ! నా శాయశక్తులా ప్రయత్నిస్తాను. నువ్వు దిగులు పెట్టుకోకు."

"మామయ్యా! నువ్వు మధ్యవర్తివని వాళ్లకి తెలియకూడదు. ఇద్దరూ తప్పంతా ఎదుటివారి మీదికే నెట్టేస్తున్నారు. మరి నువ్వెలా సాధించుకొస్తావో;"

"నేనేదో ఆలోచిస్తాలేరా. ముందుగా లక్ష్మితో మాట్లాడి ఆ తర్వాత హైదరాబాద్ వెళ్లి భాస్కర్‌తో మాట్లాడతాను."

రామనాథం మాటల్తో సారథికి ధైర్యం వచ్చింది. "మావయ్య కోర్టు వ్యవహారాల్లో ఎంతో అనుభవమున్నవాడు. ఎంతో మందికి ఎన్నో కేసులు పరిష్కరించి పెట్టాడు. ఎవరితో ఎలా మాట్లాడాలో తెలుసు. భాస్కర్‌ని, లక్ష్మిని కలపడం మావయ్య కోసమస్య కాదు" అనుకుంటూ ఆనందపడ్డాడు సారథి.

"మావయ్యా! నేను నీతో మాట్లాడినట్లు లక్ష్మికి తెలీనీకు. మామూలుగా వచ్చి మాట్లాడు" అన్నాడు సారథి.

"అలాగేలేరా!"

"అయితే నేనీపూట బస్సుకు వెడతాను. నువ్వు రెండ్రోజుల్లో వస్తావుగా" అంటూ రామనాథం దగ్గర మాట తీసుకుని ఆ పూట బస్సుకు బయలుదేరాడు సారథి.

\+ \+ \+

గేటు తీసుకుని లోపలి కొస్తున్న రామనాథాన్ని సాదరంగా ఆహ్వానించాడు సారథి.

"రా మావయ్యా! ఎంత కాలమైంది నిన్ను చూసి. ఇన్నాళ్లకు మేము గుర్తొచ్చామా?" అన్నాడు సారథి లక్ష్మి వింటోందా, లేదా, అన్నట్లు ఇంట్లోకి చూస్తూ.

లక్ష్మి అన్నగారి మాలటు విని ఎవరా అన్నట్లు తొంగి చూసింది.

"లక్ష్మీ! మామయ్యకు మంచినీళ్లు పట్టుకురా" అంటూ కేక పెట్టాడు సారథి.

లక్ష్మి చదువుతున్న పుస్తకం మూసి లోపలికెళ్లి గ్లాసుతో నీళ్లు తెచ్చి రామనాథానికి ఇచ్చింది.

"రామనాథం ఆమె వైపు చూస్తూ నువ్వెప్పుడు వచ్చావమ్మా? అబ్బాయి కూడా వచ్చాడా? నేను మీ పెళ్లికి రాలేకపోయాను. ఇప్పుడైనా పరిచయం చేసుకుంటాను" అన్నాడు రామనాథం ఏం తెలీనట్లు.

ఆ ప్రశ్నతో లక్ష్మి ముఖం మ్లానమైంది. లేని నవ్వు తెచ్చుకుంటూ "నే నొక్కదాన్నే వచ్చాను" అంది.

"ఏమిటి! ఏమన్నా విశేషమా?" నవ్వాడు రామనాథం.

లక్ష్మి సమాధానం ఇవ్వకుండా లోవలకు వెళ్లిపోయింది.

"ఏం లేదు మామయ్యా! కొన్నాళ్లిక్కడ ఉండాలని వచ్చింది. అంతే" సారథి జవాబిచ్చాడు.

లక్ష్మికి ఒళ్లు మండిపోతోంది. "తను పుట్టింటికి వచ్చినప్పటి నుండీ ప్రతి ఒక్కరూ అడిగే మొదటి

ప్రశ్న ఇదే. ఏదన్నా విశేషముంటేనే పుట్టింటికి రావాలా? లేకపోతే రాకూడదా? అదీ కాకుండా ఎప్పుడూ భర్తతో కలసి రావాలనే రూలేమన్నా ఉందా? ఈ సంఘం ఇలా ఉండబట్టే మగాళ్ల మహారాజులయ్యారు. ఆడవాళ్లది బానిస బతుకైంది. మిగతా వారి సంగతెలా ఉన్నా భాస్కర్ చాలా మంచివాడని, విశాల హృదయుడనీ అనుకుంది. పెళ్లికి ముందు ఎన్నో చెప్పాడు. తీరా పెళ్లయ్యాక మిగతా వాళ్లలాగే ప్రవర్తిస్తున్నాడు. అడుగడుక్కీ ఆంక్షలే. తను కట్టుకునే చీర దగ్గర్నుంచీ అంతా అతనిష్టప్రకారమే జరగాలి. భార్యగా తనకీ ఇష్టాలు, కోరికలు ఉండకూడదు" అనుకుంటూ కోపంగా పళ్లకొరికింది లక్ష్మి.

"లక్ష్మీ! అన్నగారు పిలవడంతో లక్ష్మి ఆలోచన నుండి బయటపడింది.

"లక్ష్మీ! మామయ్యకు భోజనం వడ్డించు" అన్నాడు సారథి.

భోజనం చేస్తుండగా రామనాథం అన్నాడు "లక్ష్మీ! నేను పని మీద హైదరాబాదు వెడుతున్నా. భాస్కర్ దగ్గరకెడతాను. నువ్వేమన్నా అతనికి కబురు చెప్తావా!' ' ఆమె ముఖంలోకి చూశాడు.

లక్ష్మి మాట్లాడకుండా పెరుగు వడ్డిస్తోంది.

సారథి సైగలందుకుని రామనాథం మళ్లీ అన్నాడు "నువ్వు లేకుండా అతని దగ్గర కెళ్లాలంటే నీ కిష్టం కాకుండా ఉంది. పోనీ నాతోపాటు నువ్వూ రాకూడదూ!' 'లక్ష్మి చప్పున అంది. "లేదు మామయ్యా! నేనిక్కడ కొన్నాళ్లుంటాను. ఇప్పుడిప్పుడే రాను." మెల్లగానైనా ఖచ్చితంగా చెప్పి లోపలకు వెళ్లింది.

సారథి రామనాథం వైపు దిగులుగా చూశాడు. రామనాథం కళ్లలోనే ధైర్యం చెప్పాడు.

✣ ✣ ✣

ఉదయం ఆరు గంటలకు రామనాథం తన స్నేహితుడు చలపతిరావుతో కలిసి సికింద్రాబాదులో రైలు దిగాడు.

స్టేషన్ జనసముద్రంలా ఉంది.

"అబ్బ! ఎంత జనమో" అన్నాడు చలపతిరావు ఆశ్చర్యంగా.

"అవును. రాజధానీ నగరం కదా!" అన్నాడు రామనాథం.

ఇద్దరూ స్టేషన్ బయటికి వచ్చి ఆటో ఎక్కారు. సారథి ఇచ్చిన భాస్కర్ అడ్రసు ఆటోవాడికి చెప్పాడు రామనాథం. మరో అరగంట తర్వాత ఆటో ఒక మేడముందు ఆగింది.

రామనాథం డబ్బు ఇచ్చి స్నేహితునితో కలిసి లోపలికెళ్లాడు. ఇంటి ముందున్న విశాలమైన లాన్‌లో భాస్కర్ వ్యాయామం చేస్తున్నాడు.

రామనాథాన్ని చూసి దగ్గరకొచ్చాడు.

"భాస్కర్‌గారు కావాలి."

"నేనే భాస్కర్‌ని."

"సారథి - అంటే మీ బావమరిది నా మేనల్లుడు. నా పేరు రామనాథం. ఇతడు నా స్నేహితుడు చలపతి" అంటూ పరిచయం చేసుకున్నాడు. రామనాథం.

భాస్కర్ ముఖం ఇంత చేసుకుని "ఓ బాబాయ్‌గారా! నమస్కారం. రండి రండి" ఆదరంగా ఆహ్వానించి లోపలకు తీసుకెళ్లాడు.

తన స్నేహితుడి ముందు ఎటువంటి అవమానాన్ని ఎదుర్కోవాలా అని సందేహిస్తున్న రామనాథం హాయిగా ఊపిరి పీల్చుకున్నాడు.

భాస్కర్ తన నౌకర్ని పిలిచి "వీళ్లు మన అతిథులు. ఏం కావాలో కనుక్కుని దగ్గరుండి అన్నీ అందించు' ' అన్నాడు.

"నేను స్నానం చేసి వస్తాను బాబాయ్‌గారూ!" అంటూ మేడ మీదికెళ్లాడు. అరగంట తర్వాత మళ్లీ రామనాథం గదిలోకొచ్చాడు భాస్కర్.

"బాబాయ్‌గారూ! మొహమాటం లేకుండా కావలసినవి అడగండి. అసలు ఇది మీ ఇల్లే అనుకోండి' ' అన్నాడు.

భాస్కర్ రూపం, అతని ఆదరణ రామనాథాన్ని ఉక్కిరిబిక్కిరి చేశాయి.



బాలీవుడ్ బాణీ

## నేటికీ సూపర్‌స్టార్

నాలుగేళ్ల నుంచి రంగానికి దూరంగా ఉంటున్న సూపర్ స్టార్ అమితాభ్ బచ్చన్‌పై ఆదరాభిమానాలు చెక్కుచెదరలేదని ఇటీవల ఒక సంఘటన రుజువు చేసింది. అమితాభ్ సారథ్యంలోని ఏ.బి.సి.ఎల్. సంస్థ హిందీలో నిర్మిస్తున్న చిత్రం షూటింగ్ ప్రారంభోత్సవం ఇటీవల జుహూలోని లీలా కెంపిన్స్కి హోటల్ లో గ్రాండ్‌గా జరిగింది. అమితాభ్‌తో పాటు అమీర్‌ఖాన్, మాధురి కూడా ఈ చిత్రంలో నటిస్తున్నారు. ఇప్పటి దాకా అమితాబ్‌పై తమ ప్రేమ తగ్గలేదని చెప్పడానికి హిందీచిత్ర రంగమంతా హోటల్‌కు తరలివచ్చింది. ఈచిత్ర దర్శకుడు ఇంద్రకుమార్ బర్త్‌డే కూడా అదే రోజు కావడంతో ఇక సందడే సందడి!" ఎంతోఆనందంకలిగించే సందర్భం ఇది " అన్నారు ఆ తర్వాత ఇంద్రకుమార్. అతనికి వేరే పుట్టిన రోజు బహుమతి అక్కర్లేదు కదూ ?

మసూద్ అన్సారి

"మిమ్మల్ని నేనెప్పుడూ చూడలేదు బాబాయ్‌గారూ!" అన్నాడు భాస్కర్.

"నీ పెళ్లికి నేను రాలేకపోయాను బాబూ!"

"అక్కడ అందరూ బాగున్నారా? సారథి, లక్ష్మీ..' ' "ఆ.... ఆ.... బాగున్నారు."

"మీరేమన్నా పని మీద వచ్చారా?"

"ఆ.... హైకోర్టులో పని ఉంది."

"మీకేమన్నా సహాయం కావాలంటే చెప్పండి. ఇక్కడ మనకు మంచి ఫ్రెండ్స్ ఉన్నారు. క్షణాల్లో పనులైపోతాయి" అన్నాడు భాస్కర్.

"అలాగే బాబూ."

భాస్కర్ వాచీ చూసుకుంటూ "అప్పుడే ఎనిమిదవుతోంది. నాకు బయటకు వెళ్లే పని ఉంది. మళ్లీ కలుస్తాను" అంటూ వెళ్లిపోయాడు.

అతడు వెళ్లిపోయాక "రామనాథం! హైదరాబాదులో నీకింత గొప్ప బంధువులున్నట్లు నాకెప్పుడూ చెప్పనేలేదేం. కుర్రాడు చాకులా ఉన్నాడు. చక్కటి రూపం. దానికి తగ్గ హోదా. సిరిసంపదలు ఓహ్...." చలపతి పొగుడుతూంటే రామనాథం ఉబ్బిపోయాడు.

"ఇతడిని బావగా పొందిన మీ సారథి అదృష్టవంతుడోయ్. ఎన్ని లక్షలిచ్చినా ఇలాంటివాడు దొరకడు."

"అయినా ఇటువంటి మొగుడ్ని వదిలేసి ఆ అమ్మాయి ఎలా పోయిందయ్యా! ఆ పిల్లకి తలతిక్కేమన్నా ఉందా?" అన్నాడు చలపతి.

రామనాథం మాట్లాడలేదు.

లక్ష్మికీ, ఇతనికీ ఎందుకు భేదాభిప్రాయాలు వచ్చాయో అతనికీ తెలీకుండా ఉంది. 'భాస్కర్ మనస్సుకు కష్టం కలగకుండా ఎలా మాట్లాడాలి? ఎలా ఈ సమస్యను పరిష్కరించాలి?' అని ఆలోచిస్తూ ఉండిపోయాడు.

"రామనాథం! కోర్టుకి టైమవుతోంది. తయారవ్.' ' చలపతి మాటల్తో రామనాథం ఉలిక్కిపడి గబగబా తయారయ్యాడు.

భాస్కర్ కల్పించుకోవడం వలన వాళ్ల కోర్టు వ్యవహారం త్వరగా తెమిలిపోయింది. మర్నాడే ఊరికి ప్రయాణం. రామనాథం ఇంతవరకు భాస్కర్‌తో మాట్లాడనే లేదు. 'ఎప్పుడు ఎలా అతనితో మాట్లాడాలి, వాళ్లకెలా రాజీ చెయ్యాలి', అనుకుంటుండగా చలపతి వచ్చి మెల్లగా రామనాథం పక్కన చేరాడు.

"రామనాథం! మన కోర్టుపనయిపోయింది. రేపేగా ప్రయాణం" అన్నాడు చలపతిరావు.

"అవును. ఏం?"

"నీతో ఒక విషయం మాట్లాడాలి" నసిగాడు.

రామనాథం అతనివైపు ఆశ్చర్యంగా చూస్తూ "ఏమిటది?" అనడిగాడు.

చలపతిరావు సంకోచిస్తున్నట్లుగా క్షణం ఆగి "సారథి నీకు దగ్గర బంధువా?" అనడిగాడు.

"కాదులే. దూరపు చుట్టరికం. అయినా అతను నాపై పెద్ద బాధ్యత పెట్టాడు ఎలా పరిష్కరించాలా అని మధనపడుతున్నాను" అన్నాడు రామనాథం

ఎంతో భారంగా.

"వాళ్లని కలపడం వలన నీకేం లాభం?" అనడిగాడు చలపతి.

ఆ ప్రశ్నతో బిత్తరపోయాడు రామనాథం.

అయోమయంగా స్నేహితుని వైపు చూశాడు.

"రామనాథం! నీకూ, సారథికీ ఏమిటి సంబంధం? అతని కీ సహాయం చేస్తే నీకేం లాభం? ఆలోచించు. ఏ పనిలోనైనా కాస్త స్వార్థం ఉండాలి. అదీకాక నువ్వింత ప్రయత్నం చేసినా ఆ పిల్ల వచ్చి ఈయనతో కాపురం చేస్తుందా, ఏమన్నానా? నువ్వు అనవసరంగా కష్టపడుతున్నావ్. దీనికంటే అతనికి మరో సంబంధం కుదిరిస్తే నీకూ, నాకూ లాభం" అన్నాడు.

"అంటే?"

"మా అమ్మాయిని భాస్కర్‌కి ఇవ్వాలని."

రామనాథం నివ్వెరపోతూ "నీ కూతుర్ని రెండో పెళ్లివాడికి ఇస్తావా?" అనడిగాడు.

"అయితే ఏం? రాజాలాంటి సంబంధం. ఆ హోదా, పలుకుబడి, సిరిసంపదలు వెయ్యి జన్మలెత్తినా ఇటువంటి సంబంధం తేలేను. నువ్వు ఎలాగైనా ఈ సంబంధం కుదర్చాలి. ఇవి చేతులు కావు" అంటూ ప్రాధేయపడ్డాడు.

చలపతి అలా బ్రతిమిలాడటం రామనాథానికి ఎంతో సంతోషాన్ని కలిగించింది. "తనీ సంబంధం కుదిరిస్తే ఈ లక్షాధికారి స్నేహితుడు తన చేతిలో ఉంటాడు. కానీ సారథికి పెళ్లిద్దరిని కలుపుతానని మాటిచ్చానే? ఎలా? ఆ ఇచ్చింది నోటిమాటే కదా! వాళ్లని కలపడానికి ప్రయత్నం చేశాను.కుదరలేదు అని చెప్తా" అనుకోసాగాడు రామనాథం.

"మాట్లాడవే! నీకిష్టం లేదా?" దీనంగా అడిగాడు చలపతిరావు.

రామనాథం తెప్పరిల్లి "అలాగేలే. ఆ విషయం ఇక నా కొదిలిపెట్టు" అన్నాడు.

చలపతిరావు ఆనందిస్తూ "ఇది ఉంచు ఖర్చులకు' ' అంటూ జేబులో నుండి డబ్బు తీసి రామనాథం చేతిలో ఉంచాడు.

ఆ డబ్బు చూడగానే రామనాథం కళ్లు మెరిశాయి.

"ఇక నీ కూతురు పెళ్లయిపోయినట్లే అనుకో" అన్నాడు రామనాథం.

\+ \+ \+

"బాబాయ్‌గారూ! ఇవాళేగా మీ ప్రయాణం." భాస్కర్ అడిగాడు.

"అవును బాబూ. అది సరే. వచ్చినప్పటినుంచీ నిన్నొక విషయం అడాగాలనుకున్నాను. ఇంతకీ అమ్మాయి ఇంట్లో కనబడదే?" అనడిగాడు రామనాథం భాస్కర్ మనసు తెలుసుకోవాలని.

రామనాథం ప్రశ్నతో భాస్కర్ కోపగించుకుని "మీ అమ్మాయి మీ పుట్టింట్లోనే ఉంది. మీకు తెలీదా?' అనడిగాడు.

"లేదే. సారథి ఈ విషయం చెప్పలేదు. ఏం జరిగిందేమిటి?" ఏం తెలీనట్లు అడిగాడు.

"మీ అమ్మాయికి చాలా పొగరండీ! నేను అన్నమాటనల్లా వ్యతిరేకిస్తుంది. తన పట్టుదలే నెగ్గాలంటుంది. అమ్మో! ఆ రాకాసితో నేనిక కాపురం చేయలేనండీ" అన్నాడు సీరియస్‌గా - పెదాల వెనక నవ్వు దాచుకుని.

"అలాగంటే ఎలాగ బాబూ! ఏదో సర్దుకుపోవాలి. సంసారమన్న తర్వాత ప్రతి విషయంలోనూ రాజీపడుతూ ఉండాలయ్యా!"

"అది నా భార్యామణికి అంటే శ్రీమతి లక్ష్మి కుమారితో చెప్పండి.. సరేనా?"

"అలాగే... అలాగే..." ఇక అక్కడితో సంభాషణ ఆపేశాడు రామనాథం.

కాని భాస్కర్ మాటల వలన లక్ష్మి అంటే అతనికి ఏమాత్రం ప్రేమ లేదని అర్థమైంది. అది రామనాథానికి ఎంతో సంతోషం కలిగించింది. 'ఇక భాస్కర్ రెండో పెళ్లికి ప్రయత్నాలు మొదలు పెట్టొచ్చు' అనుకున్నాడు ఉషారుగా.

\+ \+ \+

లోపలికి వచ్చి ఉస్సురంటూ కూర్చున్న రామనాథం దగ్గరకు ఆత్రంగా వచ్చాడు సారథి.

"మామయ్యా! ఎప్పుడొచ్చావ్? హైదరాబాద్‌లో భాస్కర్ దగ్గరికెళ్లావా? అతనితో మాట్లాడావా? ఏమన్నాడు?" ప్రశ్న పరంపరలో ముంచెత్తాడు.

"ఉండు... నన్ను కంగారుపెట్టకు. లక్ష్మి ఇంట్లో ఉందా?" అనడిగాడు రామనాథం.

"లేదు. పక్కింటికెళ్లిందిలే. ఏం జరిగిందో చెప్పు మామయ్యా!"

రామనాథం మెల్లగా జరిగింది చెప్తూ - "సారథీ! భాస్కర్ వరస నాకేమీ నచ్చలేదయ్యా. ఓ మర్యాద లేదు, ఓ మన్నన లేదు. నేను నీ బంధువునని తెలిశాక కొట్టినంత పని చేశాడు. లక్ష్మిని ఎలా తిట్టాడనుకున్నావ్? నేను భరించలేకపోయాననుకో. ఇక వెంటనే తిరిగొచ్చేశాను" అని పై కండువాతో ముఖం తుడుచుకున్నాడు.

ఆ మాటలతో సారథి ముఖం నల్లబడింది.

"మామయ్యా! నువ్వు శుభవార్త చెప్తావని నీమీద ఎన్నో ఆశలు పెట్టుకున్నా" అన్నాడు బాధగా.

"నేనూ ఆశతోనే వెళ్లారా. భాస్కర్ ఇలా మాట్లాడతాడని అనుకోలేదు. లక్ష్మితో ఇక తెగతెంపులు చేసుకున్నట్లే. బహుశ అతడు మరో పెళ్లి చేసుకోవాలనే ఆలోచనలో ఉన్నాడనిపిస్తోంది." సారథిని ఓరగా చూస్తూ అన్నాడు రామనాథం.

ఆ చివరి మాటతో సారథి బాంబు ప్రేలినట్లు ఉలిక్కిపడ్డాడు.

"మరో పెళ్లా?" సారథి ముఖం వెలవెలపోయింది.

"చేసుకుంటే చేసుకోనీరా. అటువంటి మూర్ఖుడి దగ్గరకు మనమ్మాయి ఎలా వెడుతుంది? ఇలా కాపురాలు ముడిపెడితేనే ఆడపిల్లలు హత్యకు గురవుతున్నారు. మనమ్మాయికేం తక్కువ? మరో మంచి సంబంధం నేను చూస్తాలే! నువ్వు దిగులు పెట్టుకోకు" అంటూ ఓదార్చబోయాడు.

సారథి మనసు బండబారిపోయి నట్లవడంతో "మామయ్యా! లక్ష్మికీ విషయం తెలీనీకు బాధపడుతుంది" అన్నాడు.

అప్పుడే వీధిలో నుండి లోపలికొస్తున్న లక్ష్మి ఆ చివరి మాట విని "ఏమిటన్నయ్యా! అది? అనడిగింది.

"ఏం లేదు" అనబోయాడు సారథి.

ఇంతలో రామనాథం అన్నాడు - "మరేం లేదమ్మా! నేను హైదరాబాదు వెళ్లినప్పుడు భాస్కర్‌ని కలిశాను. అక్కడ ఉన్నంత సేపూ నిన్ను తిట్టడమే సరిపోయిందతనికి. నీకు పొగరెక్కువట. అతడిని లక్ష్యపెట్టవట. ఒకటేమిటి? వినలేకపోయాననుకో. రత్నంలాంటి నీకు ఆ మూర్ఖుడెలా దొరికాడో" బాధ నటించాడు రామనాథం.

లక్ష్మికి కళ్లనీళ్లపర్యంతం అయింది. తన గదిలోకెళ్లి మంచం మీద వాలి వెక్కి వెక్కి ఏడ్వసాగింది. లక్ష్మి దుఃఖం చూడలేకపోయాడు సారథి.

"మామయ్యా! లక్ష్మితో ఈ విషయాలన్నీ చెప్పకుండా ఉండాల్సింది?" అన్నాడు.

"ఆ! ఎప్పటికైనా తెలియాల్సిందే కదా! అది సరే నాకు మళ్లీ హైదరాబాదు వెళ్లే పని ఉంది. భాస్కర్‌తో



## బాలీవుడ్ బాణీ

### మాధురా ..... మజాకా ?

వెండితెరపైనే కాదు, బుల్లి తెరపై కూడా తనకు ఎదురు లేదని నిరూపించింది నంబర్ వన్ స్టార్ మాధురీ దీక్షిత్. టీవీలో ఇటీవల ప్రసారమైన ' తేజాబ్'చిత్రం వాణిజ్య ప్రకటనల రూపంలో మూడున్నర కోట్లు ఆర్జించి, ఇప్పటివరకూ లేని సరి కొత్త రికార్డును సృష్టించింది. ఈ చిత్ర ప్రసారం సందర్భంగా 3155 సెకన్ల కాలం వాణిజ్య ప్రకటనలకు అమ్ముడుపోయింది. ఇప్పటివరకు ' షోలే, హీరో , సౌదాగర్ ' చిత్రాలే అత్యధిక ఆదాయాన్ని ఆర్జించి పెట్టాయి. వీటి ప్రసారం సందర్భంగా 2500 నుంచి 2800 ఈ సెకన్లవరకు ప్రకటనలు వచ్చాయి. మాధురికి తిరుగులేదని చెప్పడానికి ఈ ఆధారం చాలదూ ?

మసూద్ అన్సారి

మాట్లాడటానికి ప్రయత్నిస్తాలే. అతడెన్ని తిట్టినా మధ్యవర్తిగా బాధ్యత వహించాక వీటిని భరించక తప్పదుగా."

నెమ్మదిగా మాట్లాడినా లక్ష్మికి ఆ మాటలు వినబడ్డాయి. మళ్లీ ఉప్పెనలా దుఃఖం ముంచుకు వచ్చింది. "భాస్కర్ తన నెందుకు నిందించాలి? తను చేసిన తప్పేం ఉంది? అతని స్నేహితుడింట్లో పార్టీ ఉంటే దాని కోసమని తనకొక చీర కొనుక్కొచ్చాడు. తనకది నచ్చక కట్టుకోనని చెప్పింది. దానికతడు 'నేను ఇష్టపడి కొనుక్కొస్తే కట్టుకోవా?" అంటూ అరిచాడు. తనకూ కోపం వచ్చింది. దానితో మాటా మాటా పెరిగింది. తను వెంటనే బట్టలు సర్దుకుని పుట్టింటికి వచ్చేసింది. కోపంతో అలా తొందరపడ్డా ఇక్కడికొచ్చాక పశ్చాత్తాపంతో కుమిలిపోయింది. ప్రతి క్షణం భాస్కర్ పిలుపు కోసం ఎదురు చూసింది. ఒక్కోసారి తనే అతని దగ్గరకు వెళ్లిపోదామని ఆరాటపడింది. మామయ్య హైదరాబాదు వెడుతున్నాడని తెలిసి భాస్కర్ దగ్గర నుండి శుభ వర్తమానం తెస్తాడని వెంటనే వెళ్లిపోవచ్చని ఆశపడింది. కాని తన ఆశ నిరాశ అయింది. భాస్కర్ ఇంకా తనపై కోపంగా ఉన్నాడు. ఇన్నాళ్లూ మనసులో బాధపడుతున్నా పైకి బింకంగా ఉంది. ఇక ఇప్పుడేం చేయాలి?

"తనంతట తానే వెళ్లి క్షమించమని అడగాలా? అప్పుడు మరింత చులకనవుతుందేమో? మామయ్య మళ్లీ వెడుతున్నాడుగా భాస్కర్‌తో మాట్లాడితే అతని మనసు మారి వస్తాడేమో!"

లక్ష్మి ఆశనిరాశల మధ్య ఊగాడుతూ ఉండి పోయింది.

\+ \+ \+

"బాబాయ్‌గారూ! ఒక్కరే వచ్చారే? లక్ష్మి కూడా మీతో వస్తుందనుకున్నాను. ఏమంది? తనెప్పుడు వస్తుంది.?" అనడిగాడు భాస్కర్.

ఆ ప్రశ్నలతో రామనాథం ఉక్కిరిబిక్కిరయ్యాడు. క్షణం ఆగి మెల్లగా అన్నాడు - "భాస్కర్! ఏం చెప్పను? లక్ష్మిని ఎంతో బ్రతిమిలాడాను. కానీ ససేమిరా రానంది. అటువంటి మూర్ఖుడితో నేను కాపురం చెయ్యను పొమ్మంది. భాస్కర్! నాకొక అనుమానం కూడా ఉంది. నీ ముఖం చూస్తూ దాచలేకపోతున్నాను. ఆ అమ్మాయి నడత అంత మంచిది కాదట."

ఆ మాటతో భాస్కర్ ముఖం ఎర్రబడింది.

"మీరు చెప్పేది నిజమేనా?"

"నీ దగ్గర అబద్ధం ఆడతానా? అయినా భాస్కర్! నీకేం తక్కువ? అందం, హోదా, డబ్బు ఉన్నవాడివి. నువ్వంటే ఏమాత్రం లక్ష్యం లేని పిల్లతో కాపురం చేయాల్సిన ఖర్మ నీకేం పట్టింది? నువ్వు 'ఊ' అనాలేగాని క్షణాల్లో బంగారంలాంటి సంబంధం కుదురుస్తాను' ' అన్నాడు భాస్కర్ ముఖంలోకి చూస్తూ.

"కాని లక్ష్మికి విడాకులివ్వాలిగా."

భాస్కర్ తన దారిలోకి వస్తున్నాడని ఆనందపడుతూ "ఓ అదెంత పని? నేనసలే కోర్టు పక్షిని. ఆ విషయం నేను చూసుకుంటాగా" అన్నాడు.

"అలాగే - మీ ప్రయత్నంలో మీరుండండి. ఆ... అన్నట్లు ఊరెప్పుడు వెడుతున్నారు?"

"రేపే! ముందు సారథి దగ్గర కెళ్లి మాట్లాడి..."

"ఏం మాట్లాడతారు?"

"అది నీ కెందుకయ్యా! లక్షల కట్నంతో అందమైన అమ్మాయి వస్తోంది. చాలా అదృష్టవంతుడవోయ్. పెళ్లికూతురు ఎవరనుకున్నావు? మా చలపతి కూతురే' ' నవ్వాడు రామనాథం.

భాస్కర్ నవ్వలేదు.

తీవ్రంగా ఏదో ఆలోచిస్తూ ఉండిపోయాడు.

\+ \+ \+

"సారథీ! మనమెంతో మోసపోయామయ్యా! అతడు మళ్లీ పెళ్లికి సిద్ధపడుతున్నాడు. ఇదుగో ఈ కాగితం మీద సంతకం పెట్టి పంపించమన్నాడు. బహుశా విడాకులేమో?" జేబులో నుండి కాగితాలు తీశాడు రామనాథం.

లక్ష్మి సుడిగాలిలా లోపలి నుండి వచ్చి "అలా జరగడానికి వీల్లేదు. నేను విడాకులివ్వను. అతడు లేకుండా నేను బ్రతకలేను. అతడిని మళ్లీ పెళ్లి చేసుకోనివ్వను." పిచ్చిగా అరవసాగింది.

"చూడమ్మా లక్ష్మీ! నీకిది బాధగానే ఉంటుంది. కానీ ఏం చేస్తాం? ఎదురు తిరిగితే ఆ దుర్మార్గుడు నిన్ను ప్రాణాలతో ఉంచడు. అతడు చెప్పినట్లు చేస్తే ప్రాణాలైనా దక్కుతాయి." హితబోధ చేయబోయాడు.

లక్ష్మి వినిపించుకోలేదు. "నేను చచ్చినా ఫర్వాలేదు. నా కంఠంలో ప్రాణం ఉండగా విడాకులివ్వను" అంటూ అరుస్తున్న చెల్లెల్ని సారథి లోపలికి తీసుకెళ్లాడు. మళ్లీ అయిదు నిముషాల తర్వాత తిరిగొచ్చాడు.

"మామయ్యా! మా కోసం నువ్వెంతో శ్రమపడుతున్నావ్. కాని..." సారథి ఏదో చెప్పబోయేంతలో గేటు చప్పుడవడంతో ఇద్దరూ అటువైపు చూశారు.

భాస్కర్, మరో ఇద్దరు లోపలికొస్తున్నారు.

భాస్కర్‌ని చూడగానే రామనాథం ముఖం నల్లబడింది. చటుక్కున లేచి బయటకు వెళ్లబోయాడు. అది గమనించి భాస్కర్ - "ఏయ్! ఎక్కడికి పోతున్నావ్. రాజా! ఇతడిని తీసుకెళ్లి పోలీసులకు అప్పచెప్పండి" అని వాళ్లిద్దరికి చెప్పాడు.

వాళ్లు రామనాథాన్ని తీసుకెళ్లాక సారథి వైపు తిరిగి - "లక్ష్మి ఏది?" అనడిగాడు.

"లోపలుంది కానీ ఏమిటిదంతా?" అనడిగాడు సారథి.

"రా! చెప్తాను." సారథి చెయ్యి పుచ్చుకుని లోపలకు వెళ్లాడు. లక్ష్మి మంచం మీద అటువైపు తిరిగి పడుకుని ఉంది.

"లక్ష్మీ!" అని పిలిచాడు భాస్కర్.

నాదస్వరం విన్న పాములా లక్ష్మి తలెత్తి భాస్కర్‌ని చూసి నివ్వెరపోయింది.

"మీరా, వచ్చారా!" సంభ్రమంగా లేచి కూర్చుంది.

"భాస్కర్! నువ్వు... మళ్లీ పెళ్లి." సారథి ఆగిపోయాడు.

భాస్కర్ కోపంతో పళ్లు కొరికాడు. "ఆ డర్టీ రోగ్ అలా చెప్పాడు కదూ! జరిగింది చెప్తా వినండి" అంటూ రామనాథం విశ్వరూపం బయటపెట్టాడు.

"నా దగ్గర ఆడిన నాటకం ఇది... ఇక మీకేం చెప్పాడో?" అన్నాడు భాస్కర్.

సారథి అసలు విషయం చెప్పి -

"మామయ్య ఎంత దారుణానికి ఒడిగట్టాడు. చివరకు నువ్వు రాశావని నీ సంతకంతో ఒక విడాకుల పత్రం కూడా సృష్టించాడే."

"ఇలా చేస్తాడని అనుమానం వచ్చే వెంటనే బయలుదేరి వచ్చాను సారథీ! నువ్వు అమాయకుడివి కాబట్టి వాడిని నమ్మావ్. నేను మొదటిసారి వచ్చినప్పుడే వాడి దుర్మార్గాన్నంతా కనిపెట్టాను."

"మామయ్య! మధ్యవర్తిగా ఉండి మీ సంసారాన్ని నిలబెడతాడనుకున్నాగానీ కాపురాన్ని ఇలా కూలుస్తాడనుకోలేదు. ఇదంతా నేను మామయ్యని నమ్మడం వల్ల జరిగింది." సారథి బాధగా అన్నాడు.

"లేదు. సారథీ! తప్పంతా మాదే. సంసారాల్లో కలతలొస్తే ఎవరో ఒకరు మెట్టు కిందికి దిగి రాజీ పడాలేగానీ తెగేవరకూ లాగకూడదు. అవునా లక్ష్మీ!' ' నవ్వాడు.

"అవునండీ. మరొకరి మధ్యవర్తిత్వం అసలు ఉండకూడదు" అంది లక్ష్మి.

ఆ మాట బాణంలా తాకింది సారథికి. "తప్పంతా తనదే. ఈ విషయంలో తనే కల్పించుకుని వీరిని కలిపితే పోయేది. మరో వ్యక్తిని సహాయమడిగి చెల్లెలు జీవితం చేతులారా నాశనం చేయబోయాడు. భాస్కర్ మంచివాడు కాబట్టి తమని అర్థం చేసుకున్నాడు. లేకపోతే ఏమయిపోయేది?"

సారథి తన తప్పిదానికి తానే సిగ్గుపడుతూ అక్కడి నుండి బయటికి నడిచాడు.

భాస్కర్ లక్ష్మిని దగ్గరకు తీసుకుంటూ "ఇప్పటికైనా కోపం పోయిందా" అనడిగాడు.

●




\- అందులో ఏం వున్నాయ్ ? అప్పులు తీసుకున్న వారి నోట్లు . . . హామీ పత్రాలు బాండ్లు . . . .

\-రత్న